క్లుప్తంగా

బాలసదనం భవన నిర్మాణానికి శంకుస్థాపన



బాలసదనం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

భువనగిరిటౌన్ : పట్టణంలోని బైపాస్ రోడ్ సింగన్నగూడెం ఎస్టీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ చౌరస్తా సముదాయం పక్కన నిర్మించనున్న బాలసదనం భవనం పనులకు శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , కలెక్టర్ హనుమంతరావు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, సీడీపీఓ రమ పాల్గొన్నారు.

పెంచిన ధరలు తగ్గించాలి

ఆలేరురూరల్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధర వెంటనే తగ్గించాలని ఐద్వా మహిళ జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. పట్టణంలోని కాటమయ్యనగర్‌లో శుక్రవారం ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు గ్యాస్ బండను పూలమాలలతో అలంకరించి వినూత్న పద్ధతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మోరిగాడి స్వరూప, ఐలి చంద్రకళ,భాగ్య, అనిత, భాగ్యమ్మ, స్వప్న, చంద్రకళ, లత, ఉమారాణి, లలిత, రాజమ్మ, లావణ్య, లక్ష్మి, వజ్రమ్మ పాల్గొన్నారు.

వలిగొండ : పెంచిన గ్యాస్, సిమెంట్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, కవిడే సురేష్, కొండూరు సత్తయ్య, ఇందిర పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేట స్టేజీ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహానికి జలాభిషేకం చేశారు.

రాజాపేట : మండలంలోని చల్లూరు గ్రామంలో గణపతి, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ పునః ప్రతిష్ఠాపన మహోత్సవాలు కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంచ వీరారెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మీగణపతి ఆలయంలో..

భువనగిరి : మండలంలోని అనంతారం గ్రామంలోని లక్ష్మీగణపతి ఆలయంలో శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేందర్, ప్రభావతి, చింతల వెంకట్‌రెడ్డి, ఫక్కీరు కొండల్‌రెడ్డి,సోమయ్య, మల్లికార్జున్,బాల్‌రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

గోవింద క్షేత్రంలో..

పట్టణంలోని శ్రీరామ్‌నగర్‌లోని గోవింద క్షేత్రంలో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి తిరునక్షత్రం సందర్భంగా108 లీటర్ల పాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

రామన్నపేట : మండలంలోని సిరిపురం శ్రీపార్వతీ పరమేశ్వర దేవస్థానం, బొడ్రాయి వార్షికోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం బొడ్రాయి, శ్రీ కోట మైసమ్మ, శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయచైర్మన్ రాపోలు రమేష్, మాజీసర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, మాజీఎంపీటీసీ బడుగు రమేష్, పున్న వెంకటేశం, వెంకటేశం చంద్రారెడ్డి, అప్పం గణపతి పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

మోత్కూరు : మండలంలోని సదర్శాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధీర్‌రెడ్డి, సూపర్‌వైజర్ జ్యోతి, ఉమ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వేములకొండలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సువర్ణ, వినోద, సుష్మిత, కృష్ణవేణి పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని అంబాల గ్రామంలో శుక్రవారం బాలింతలకు, గర్భిణులకు, బాలికలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ షమీమ్‌భేగం, యూపీఎస్ ప్రధానోపాధ్యాయులు లింగయ్య, భాగ్యలక్ష్మి, వసుమతి, సంధ్య, సునీత పాల్గొన్నారు.

అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం

భువనగిరిటౌన్ : అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ సభ జెండాను రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ నరసింహ, రాజు, అంజయ్య, చంద్రారెడ్డి, వెంకటేశం, సుదర్శన్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలేకు నివాళి

జిల్లా వ్యాప్తంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



భువనగిరిటౌన్ : పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, నాయకులు



ఆలేరురూరల్ : పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



వలిగొండ: పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : ముక్తాపూర్‌లో..



రామన్నపేట : తహసీల్దార్ కార్యాలయంలో..



మోత్కూరు : పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



చౌటుప్పల్ : బీసీ సంఘం ఆధ్వర్యంలో..



ఆత్మకూరు(ఎం) : పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



యాదగిరిగుట్టలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



గుండాలలో..



అడ్డగూడూరులో..



రాజాపేట : నవభారత్ యూత్ ఆధ్వర్యంలో..



సంస్థాన్ నారాయణపురం: జనగాంలో..



బీబీనగర్‌లో..



బొమ్మలరామారం : పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



మోత్కూరు : బీజేపీ ఆధ్వర్యంలో..

గ్రామస్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలి

బీబీనగర్: గ్రామస్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని అన్నంపట్ల, ముగ్దుంపల్లి గ్రామాల్లో శుక్రవారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్, నాయకులు ప్రభాకర్, గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, వంశీగౌడ్ సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్ : బీజేపీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న బూర నర్సయ్యగౌడ్, గూడూరు నారాయణ రెడ్డి

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

భువనగిరి : బీజేపీ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని గంజ్ ఏరియాలోని పొట్టి శ్రీరాముల విగ్రహం వద్ద బూత్ అధ్యక్షుడు వాస నర్సింగ్‌రావు, బహార్‌పేటలోని 94 బూత్ అధ్యక్షుడు కార్తీక్, కిషన్‌జీలు ఆపార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, రత్నపురం బలరాం, పంచెద్దుల బలరాం, నీలం రమేష్ పాల్గొన్నారు.

అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట అభివృద్ధిపై పాలకులు, అధికారులు దృష్టి పెట్టాలని బీజేపీ జిల్లా కార్యదర్శి వైజయంతి అన్నారు. బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా శుక్రవారం పట్టణంలో బస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని పాతగుండ్లపల్లి, బీసీ కాలనీ, ప్రశాంత్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ దుకాణాలను, ప్రభుత్వ హాస్టల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, ఆవిర్భావ వేడుకల కన్వీనర్ రంగ సత్యం, కో కన్వీనర్ శివరాత్రి శ్రీశైలం, పట్టణ ఉపాధ్యాక్షురాలు బోడ రాధ, సీనియర్ నాయకులు తాళ్ళ భాస్కర్‌రెడ్డి, దొమ్మాట నరేష్, కర్రె లక్ష్మయ్య, ఆకుల దేవేందర్, వాల్మీకి అజయ్, బండకింది సాయి, దొమ్మాట బాలు, శ్రీకాంత్, సూదగాని శివ, బొమ్మ నరేష్, వంశీ, నరేష్, కంసాని చిన్న, భాను, ప్రవీణ్, పర్వతాలు, చందు పాల్గొన్నారు.


చౌటుప్పల్ 'బార్ అసోసియేషన్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

చౌటుప్పల్ : చౌటుప్పల్ బార్ అసోసియేషన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణలో జరిగింది. అధ్యక్షుడిగా బాల్యం వెంకటాచలపతి, ఉపాధ్యక్షుడిగా రాపోలు వేణు, ప్రధానకార్యదర్శిగా పడమటి మహిపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా అల్లి స్వాతి, కోశాధికారిగా జెల్ల రమేష్, గ్రంథాలయ కార్యదర్శిగా జక్కర్తి శేఖర్, క్రీడల కార్యదర్శిగా దేశగోని శ్రీశైలం, మహిళా ప్రతినిధిగా నకిరేకంటి జ్యోతి, కార్యవర్గ సభ్యులుగా ఎండి.ఖయ్యూంపాషా, పిల్లలమర్రి కిరణ్‌లు ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. పాత పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకటాచలపతి మాట్లాడుతూ సహచర న్యాయవాదులతో సమన్వయం చేసుకుంటూ పాలకవర్గం పనిచేస్తుందన్నారు. అనంతరం నూతన పాలకవర్గం.. న్యాయమూర్తి మహతివైష్ణవిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్, ఎన్నికల అధికారులు కానుగుల వెంకటయ్య, చెన్నూరు రాధాకిషన్‌రావు, ఏజీపీ మక్తాల నర్సింహ, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తాడూరి పరమేష్, తడక మోహన్, ఎస్ఆర్.భిక్షపతి, పాల పరమేష్, శ్రీకాంత్, సుధాకర్‌రెడ్డి, భరత్‌చంద్ర, జంగయ్య, శంకర్, శ్రీశైలం పాల్గొన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న అధ్యక్షుడు వెంకటాచలపతి

సన్నబియ్యం పేరుతో నూకలు ఇస్తున్నారు : మాజీ ఎమ్మెల్యే



సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, నాయకులు

మునుగోడు : కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్‌దుకాణాల ద్వారా పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ సగానికిపైగా నూకల బియ్యం ఇస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ సన్నాహాక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం దగ్గర సన్న బియ్యం నిల్వలు లేకపోయినా తమ ప్రభుత్వానికి గొప్ప పేరు రావాలని నూకలతో కూడిన బియ్యాన్ని పంపిణీ చేస్తుందన్నారు. రైతు సంక్షేమం కోసం మాజీ సీఎం కేసీఆర్ రైతుబంధు పథకం అందిస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం దానిని పూర్తిగా విస్మరించి రైతులను ఆర్థికంగా దెబ్బతీసిందన్నారు. అనంతరం ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో పార్టీ నాయకురాలు పాల్వాయి స్రవంతి, మండల కన్వీనర్ మందుల సత్యం, అంజయ్యగౌడ్, ఈద శరత్‌బాబు, పోలగోని సైదులుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, సతీష్, సురేష్, నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర

భువనగిరి : కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తుక్కాపురం గ్రామంలో భువనగిరి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరను లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవెజ్ చిస్తీ, నాయకులు మహేందర్ నాయక్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

వలిగొండ : రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో, ఆరూర్, వేములకొండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్, క్వార్టర్స్‌ను ఆయన పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌ను మోడల్ పోలీస్ స్టేషన్‌గా తీర్చి దిద్దుతానన్నారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమానాయక్, శ్రీ మత్స్యగిరి ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, వాకిటి ఆనంత రెడ్డి, సివిల్ సప్లయ్ అధికారులు హరికృష్ణ, వనజాత, బాలమణి, పాశం సత్తిరెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, చిట్టెడి జనార్దన్ రెడ్డి, చిట్టెది వెంకట్ రాం రెడ్డి, నూతి రమేష్, గుజ్జం లక్ష్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి, సంజీవ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, కంకల కిష్టయ్య పాల్గొన్నారు.

రైతులకు ప్రభుత్వం పెద్దపీట

యాదగిరిగుట్ట రూరల్: రైతులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని గౌరాయపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్యరెడ్డి, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, ఏపీఎం సుధాకర్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ రూరల్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ ఆర్డీఓ వి.శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నకొండూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు,మాజీ ఎంపీటీసీ ఎలకరాజు యాదగిరి, సింగిల్ విండో మాజీ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, నాయకులు బక్క శ్రీనాథ్ , వెంకట్‌రెడ్డి,చింతపల్లి వెంకట్‌రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం.. సహపంక్తి భోజనం



ఆలేరులో మోతె వెంకటేష్ ఇంట్లో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే, బీర్ల అయిలయ్య



వలిగొండ : మల్లెపెల్లిలో బంటి నర్సింహ ఇంట్లో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

సంక్షిప్త సమాచారం

పాత సర్వేనే కొనసాగించాలని వినతి

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల ఎక్స్‌రోడ్డు సమీపంలో బునాదిగాని కాల్వ కోసం పాత సర్వేనే కొనసాగించాలని శుక్రవారం పలువురు రైతులు ఎమ్మెల్యే మందుల సామేల్, జిల్లా కలెక్టర్ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్‌ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో రైతులు శిరీష, స్వామి, మంగమ్మ, మహేశ్వర్, అంజయ్య, ఎల్లయ్య, సురేష్, భిక్షమయ్య పాల్గొన్నారు.

రైతులపై ఆగ్రహం వ్యక్తం చేయడం తగదు

ఆలేరురూరల్: చెరువులను నింపి రైతులను ఆదుకోవాలని కోరిన రైతులపై ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆగ్రహం వ్యక్తం చేయడం తగదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కొలనుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు జంగ స్వామి, మామిడాల అంజయ్య, ఆరె మల్లేష్, భానుచెందర్, నరేందర్, కాలేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

భువనగిరిటౌన్ : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని బర్రె జహంగీర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పట్టణంలోని ముస్లిం మజీద్‌లలో జై భీమ్ బైక్‌యాత్ర స్టిక్కర్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎండీ సలావుద్దీన్ నజీమా, ఎండీ అజీమ్, ఎండీ లయక్ అహ్మద్, బబ్లూ, ఎండీఅఖిల్, ఎండీ రహీం, ఎండీభారీ, దేవేందర్ మాదిగ, సిరిపంగ శివలింగం, బానోత్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

పైలా వాసుదేవరావుకు నివాళి

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణంలో సీపీఐ(ఎంఎల్) ఎన్‌డీఆర్ కార్యాలయంలో పైలా వాసుదేవరావు వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి వస్పరి బాలమల్లేష్, జన్నె మల్లేష్, పంగ అంజయ్య, నాగరాజు, రవి, శ్రవణ్, సునీల్, మల్లయ్య, సాయిలు, లక్ష్మి పలువురు నాయకులు పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో పెద్ద మైసమ్మ ఆలయ నిర్మాణం పనులకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ శుక్రవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పలు వురు కాలనీవాసులు, నాయకులు పాల్గొన్నారు.

ముంపు బాధితులకు న్యాయం చేయాలి

భువనగిరి : బస్వాపూర్ రిజర్వాయర్ ముంపు బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన పలువురు నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ముంపు బాధితులకు నష్టపరిహారంతో పాటు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ ఎంపీటీసీ ఉడుత శారద అంజనేయులు,మాజీ పాల సంఘం చైర్మన్ నర్సింహ గౌడ్, నాయకులు పరమేష్‌కుమార్, సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు 'బడిబాట'

ఆత్మకూరు(ఎం): ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పల్లెర్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది జెట్ట రవీందర్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని దూదివెంకటాపురం లో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్, ప్రధానోపాధ్యాయుడు విజయలక్ష్మి, శ్రీమ తి, ఉపాధ్యాయులు నర్సింహా చారి, రవీందర్, శ్రీనివాస్, ఏలేందర్, కనకయ్య, మధు, అఖిల్ పాల్గొన్నారు.

సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

రామన్నపేట : యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సీఐ వెంకటేశ్వర్లు, సీనియర్ వైద్యుడు డాక్టర్ బి.వీరన్న అన్నారు. డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగులతో కలిగే నష్టాలపై యువతను చైతన్య పరిచేందుకు ఏప్రిల్ 14 నుంచి డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సైకిల్‌యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగటి ఉపేందర్, జిల్లా సహాయ కార్యదర్శి మెట్టు శ్రవన్, మండలఅధ్యక్షుడు శానగొండ రామచంద్రం, నీల ఐలయ్య, లెనిన్, ఆకిటి శ్రీను, మేడి ముకుంద పాల్గొన్నారు.

'దివీస్' సేవలు అభినందనీయం

వలిగొండ : గ్రామాల్లో దివీస్ పరిశ్రమ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని వేములకొండ గ్రామంలో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాకిటి అనంత రెడ్డి, నూతి రమేష్ , పాశం సతి రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, రాములు, రసూల్, దివిస్ ప్రతినిధి సాయి కృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

చౌటుప్పల్ : బీజేపీపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారిపై ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ మాట్లాడుతూ బీజేపీని విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన, ముత్యాల భూపాల్‌రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మల్లేష్, యాదయ్య, వెంకటేశం , సుధాకర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి సహకరిస్తా

యాదగిరిగుట్ట: తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సంక్షేమ భవన నిర్మాణానికి అనువైన స్థల సేకరణతో పాటు భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య హామీ ఇచ్చారు. పట్టణంలోని పద్మశాలి భవనంలో గుట్ట మండల టస్కా అధ్యక్షుడు ముడుంబై జయమోహనాచార్య అధ్యక్షతన టస్కా ప్రచార వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. వయో వృద్ధులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని టస్కా రాష్ట్ర అధ్యక్షుడు పి.నరసింహరావు అందజేశారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, యర్రగుంట వెంకటేశం నేత, టస్కా మండల ప్రధాన కార్యదర్శి పులుగం చక్రపాణి, అఖిల భారత పద్మశాలి సత్రం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ రావు, చిక్కా దేవదాసు, ఎర్రగుంట్ల వెంకటేశం నేత, ధీకొండ జోగయ్య, గుజ్జ నిర్మల, బల్ల దామోదర్, మల్లయ్య, కొప్పుల భాస్కర్, ఎం నరసింహారెడ్డి, రాఘవుల శశికళ, నూకల సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టాలని వినతి

మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ విగ్రహం నుంచి యాదగిరిపల్లి వరకు రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని పలువురు నాయకులు శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను కలిసి విన్నవించారు. వెంటనే స్పందించిన ఆయన ఆర్ అండ్ బీ ఈఈ బాలప్రసాద్‌తో ఫోన్‌లో మాట్లాడి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.

గూడ మధుసూదన్ గౌడ్ విగ్రహం ఆవిష్కరణ

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు గూడ మధుసూదన్ గౌడ్ విగ్రహాన్ని శుక్రవారం మాజీ శాసన సభ్యులు బూడిద భిక్షమయ్య గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డమీది పాండరి, మందడి రామకృష్ణారెడ్డి, ఎండీ ఖలీల్, బడక మల్లయ్య, ఐలయ్య, అఖిలపక్షాల నాయకులు వెంకన్న, సత్యనారాయణచారి, రామచంద్రయ్య, కొండల్‌రెడ్డి, దంతూరి మల్లయ్య, మధు, మీరాల ఐలయ్య, కందుకూరి చందు, మొగులాల్ పాల్గొన్నారు.